16 పేజీలు అణా: సం॥ చందా రు 4: R. No. M. 3152.

# జమీన్‌రైతు

ఈ వారంలో—


1. నెల్లూరు ముచ్చట్లు.
2. బెల్జియం అస్త్రసన్యాసము.
3. ఆరెస్టులు ఆంక్షలు.
4. మనరాజకీయాలు.
5. సంస్థానాలు.


—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము: నెల్లూరు : 31—5—40. | సంచిక 22



## నెల్లూరు సంస్కృత కళాశాల.

### గోవిందాచార్యులవారి లేఖ.

### సాహిత్యాధ్యాపక నిర్ణయ విచారము.

నెల్లూరు వేదసంస్కృత కళాశాలలో స్థానము ఖాళీయైనసంగతి అందఱకు విదితమే. దీని నిర్వహించువారి భారవి రఘువు చిత్రమీమాంసా. ఉపస్కారాలంకారము రసగంగాధరము తర్కశాస్త్రములో "ముక్తావళి" మొదలయిన గ్రంథములు. ఈ స్థానమునకు అర్హత ఏర్పడిన విచారమే ప్రకృత విషయము.

ఈవిషయమును గురించి 7-5-1940 వ తారీఖున సాయంత్రము శ్రీ యింగువ కృష్ణయ్యగారి గృహములో పాఠశాలాధికారులు నా సలహా నడిగిరి. అందువిషయమై "ఈస్థానము సాహిత్యముగాఁ దీనికి సాహిత్యములో కృషిచేసి, తక్క తర్కమీమాంసా వేదాంతశాస్త్రజ్ఞాన ముండవలెనని చెప్పితిని. ఇయ్యది ప్రాచీన పండితాభిప్రాయము సారముగా చెప్పినది. దీనితాత్పర్యమేమనగా సాహిత్యములో బాగా కృషి చేయవలెననది నిజమే. కాని యితరశాస్త్రములలో సంపూర్ణపాండిత్య ముండవలెనని నా యభిప్రాయము కాదు. ఎందుకనగా ఈ కళాశాలలో సాహిత్యము చెప్పువారు నాలుగు శాస్త్రములలో పాండిత్యము లేనివారలే. వీరిశాస్త్ర పాండిత్యము గలిగి ప్రధానోపాధ్యాయ పదవి నధిష్టించినవారి విషయంలో ఆలోచింపవలసియుండెను. నా అభిప్రాయము నాలుగుశాస్త్రములలో సంపూర్ణజ్ఞానము కలిగినవారే సాహిత్యము చెప్పగలరని. మీరు గ్రహించినచో ఇప్పుడున్న పండితులలో ఒక్కరుతప్ప తక్కినవారందరు పండితులుగాను, ఉపాధ్యాయులుగాను పరిగణింపబడరు. అందుకని వారినందరిని త్రోసివేయగలరా? కాన బ్రాహ్మణేతర ద్వేషముచే ఉపాధ్యాయ పదవిని నిరాకరించుటకయి ఇదివరకేమియు లేక ఇప్పుడు నావచనము నాధారముగా తీసుకొని నిర్వచనము చేసి ప్రచారము చేయుట కమిటీవారికి అధికారులకు అనుచితమని మనవి చేయుచున్నాను.

నాయభిప్రాయ మేమనగా సాహిత్యములో ముఖ్యముగా కృషిచేసి, ఇతర శాస్త్రములలో కొంతజ్ఞానము గలిగిన సాహిత్యపాఠములు చెప్పగలరు. నవీనముగా "సాహిత్య విద్యాప్రవీణ" ఉత్తమతరగతిలో ప్యాసయినవారికి ప్రిలిమినరీలో లో ఇతర శాస్త్రజ్ఞానమున్ను ఫైనల్‌లో సాహిత్యజ్ఞానమున్ను ఉండును గాన నా పాఠముల నిర్వహించ సమర్థులే. కాన పాఠశాలాధికారులు ఉద్యోగనియామక మెవరికైన చేయుదురు గాక. నామాట నాధారముగా తీసికొని నిరాకరించుట అనుచితము. కాన సాహిత్యవిద్యాప్రవీణ ప్యాసయినవాడు అనర్హుడని కమిటీమెంబర్లు తలచుట అనుచితము.

ఆ గ్రంథమును చదివి ఆగ్రంథమును చెప్పవచ్చు అనుటకుదాహరణములు- మైసూరు కస్తూరి రంగాచార్యులుగారు, పోలకమూరు దేశికాచార్యులుగారు. మొదలయినవారలు మీమాంసా శాస్త్రములో నవీన గ్రంథములనుగూడ అన్వయించియే చెప్పినారు. మహాభాష్యము చెప్పుటలేదా? మంజూషా భూషణసారములకు తర్కమాపాత్యకమయినను, అదిలేకయే తిరుపతి కళాశాలలో పండితులైన సేతు మాధవాచార్యులుగారు నీలమేఘాచార్యులుగారున్ను పై పాఠములను నిర్వహించుటలేదా? మైలాపూరు కాలేజి ప్రిన్సిపాల్ వేంకటసుబ్బాశాస్త్రులుగారు తర్కవాసనలేకయే మీమాంసాశిరోమణి నిర్వహించుచుండిరి. సాహిత్యశిరోమణి ప్యాసయి తెన్నలముచే నితరశాస్త్రజ్ఞానమును సాధించినవారు, సాధించుచున్న వారెందరో గలరు. కొందరుండి. వ్యాకరణశిరోమణి చదివినను కౌముది. కావ్యములను చెప్పుటకు సమర్థులైయున్నారు. గనుక తెలిసియున్నచో నాస్థానమునకు సాహిత్యవిద్యా ప్రవీణప్యాసయిన వారర్హులు అందులోనుత్తమ తరగతిలో ప్యాసయినవారు తగుసమర్థులు. వీరివిషయములో కమిటీవారు సందేహింప నవసరము లేదు. కానీ జాతిద్వేషముచే చేయు వ్యావర్తకములకు నన్ను కారణభూతునిగా నుంచకుడని ప్రార్థించుచున్నాను. ఈ స్థానమునకు జానకిరామిరెడ్డి అనర్హుడనియు, అప్లికేషన్ ఫారంలో నేనిచ్చినయభిప్రాయము శిష్యవాత్సల్యముతోనని చెప్పుటయు యోగ్యముకాదు. నిజమైన నా యభిప్రాయము అప్లికేషన్ ఫారంతో పంపినదే- ఈవిషయమును బుద్ధిమంతులు నిర్మలబుద్ధితో నాలోచింపవలయును.

—కవితార్కికసింహ గోవిందాచార్యులు.

---

### రైల్వేల ఆదాయం.

నూతన ఆర్థికసంవత్సరం ఏప్రిలు 1 వ తేదీ నుండి మొదలు. ఈతేదీ నుండే రూపాయకు అణా చొప్పున రైల్వేరేట్లు పెరిగినది. దీని మూలంగా మొదటి 10 రోజులలో 23 లక్షలు, తర్వాత 10 రోజులకు 27 లక్షల రూపాయలు అధనంగా ప్రభుత్వానికి ఆదాయం.

★

### మద్రాసు ఓటర్లలిస్టు.

పై లిస్టును తెలుగులో గూడా ప్రకటించాలని గవర్నమెంటువారు ఉత్తర్వు జేశారు.

★

### ఫ్యూచర్ల వ్యాపారం.

వర్తకులు కొందరు ముందెప్పుడో సరకులు పంపిస్తామని యిప్పుడే ఆర్డర్లు తీసుకొని వ్యాపారం చేస్తుంటారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు విషమించినవి కాబట్టి, అట్టి ఫ్యూచర్లవర్తకం కొంతకాలం మానివేయాలని బెంగాలు ప్రభుత్వం సూచించింది.

★

### పోలీసే దొంగ.

డెహ్రాడూన్‌లో జ్ఞానసింగ్ అనే పోలీసు కానిస్టేబిల్, సెంట్ థామస్ పాఠశాల నుండి ఒకగడియారమును దొంగలించినందుకు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు విచారణచేసి 1 సం॥ కఠిన ఖైదు విధించారు.

★

### అధికధరల అలవెన్సు.

ఈనెల 15 వ తేదీన కలకత్తా కార్పొరేషన్ వారు సమావేశమై కార్పొరేషను పనివారలలో నెలకు రు 30 లుగాని, అంతకు తక్కువగాని జీతం తీసుకునేవారికి ఒకరూపాయ అలవెన్సు యివ్వడానికి తీర్మానించారు. దీనిమూలంగా కార్పొరేషనుకు సం॥ నకు రు 21, 200 అధిక వ్యయం.

★


### క్షామ నివారణ బిల్లు

పశువులలో వచ్చే అంటురోగాలను నివారించడంకోసం, ఆ జబ్బులు యితర పశువులకు వ్యాపించకుండా చేయడంకోసం, మద్రాసు ప్రభుత్వం ఒక బిల్లును ప్రకటించింది. ఈ బిల్లును గూర్చి ఆగష్టు 22 వ తేది తర్వాత ఆలోచిస్తుందట.

---


PARALYSIS CURE

పక్షవాతము నకు





బొమ్మాకేశవులు పక్షవాతస్పెషలిష్టు
సంతపేట నెల్లూరు

నకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామరమందు
సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

రామకృష్ణ ఖాదీభాండారం
★
ట్రంకురోడ్డు—
నెల్లూరు.
★
మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీమేటు, రాజపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి గూడా యిస్తాం
రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు.

## వింతలు - విశేషాలు

పాట్నాలో శ్రీ రమాదేవి అనే 10 సం॥ అమ్మాయి వుంది. సం॥ రాష్ట్రంలో పాట్నాయి జిల్లాలో ఖాపూర్‌సరాయి యీమె జన్మస్థానము. ఈ పిల్ల తల్లిదండ్రులు చదువురాని రాజపుత్రులు. కాని యీమె మాత్రం తులసీదాసు రామాయణం, గీత, ఉపనిషత్తులు మొదలగు వేదాంత గ్రంథములనుండి శ్లోకములను, ఖురాన్, బైబిల్ నుండి వాక్యములను చెప్పుతుంటుంది. రామనామమే మాయను గెలచుటకు మార్గమని బోధిస్తున్నది.

ఈమె తన గతజన్మ వివరములను గూడా చెప్పింది. కాయిమహోనా జిల్లా మైన్పూర్ పాకై గ్రామంలో బెనిమాధవమిశ్ర అనునతనికి కృష్ణకుమారి పేరట కూతురుగానుండి, తన 18 వ ఏట కలరాతగిలి మరణించినట్లును, తనకు చిన్నవయస్సునందే గ్రంథజ్ఞాన లభించినట్లు చెప్పింది. ఇవి యిజావు గాబడినవిగూడాను.

★

కథియావార్‌లో ఒక గ్రామంలో 15 ఏండ్ల క్రింద ఇద్దరుపిల్లలకు పెండ్లిఅయింది. పిల్ల పెద్దదై కాపరానికి వచ్చేంతవరకు ఒకరినొకరు చూచుకోలేదు. ఒకరోజు నమగడు యింట్లోలేక పోతే, వేరొకడు తానే మగడనని వచ్చి, ఆమెను వంటిమీద నగలనిమ్మని అడిగాడు. ఆమె మగడుకదా అని యిచ్చింది. వాడికి అంతులేదు.

★

ఆఫ్రికాలోని లైబీరియాలో నీగ్రో రిపబ్లిక్ పెండ్లాలను అమ్మటం అంగీకరించింది. ఒక్కపెండ్లాం ఖరీదు 12 పౌనులు. వాయిదాలవారిగా కూడా చెల్లించవచ్చు.

★

లా ఆంజెలెస్‌లో ఒక లావాంటి స్త్రీ ట్రాముకారు ఎక్కుతూ, కండక్టరు కాలివేలిమీద బూటుకాలు పెట్టింది. వాడు ఎగిరి పడ్డాడు. వాడితోబాటు యీమెకూడా కాలుజారిపడ్డది వాడికాలు త్రొక్కినదిగాలక దావా చేసింది ట్రామ్‌కంపెనీవారు నష్టపరిహారంక్రింద 500 డాలర్లు యివ్వవాలని కోర్టువారు తీర్పుచెప్పారు.

★

తనమగడు కష్టపెట్టునని ఒక హైందవ స్త్రీ తురకమతంలోచేరి కోర్టులో తన పెండ్లిని రద్దు చేయమని కోరింది. మగడు ఎదురుచర్య తీసుకోలేదు. జడ్జి పెండ్లిని రద్దు జేయుచూ డిక్రీ యిచ్చాడు.

★

హేతాంపురాలో ఒకవర్తకుడు ఒక లాటరీలో గొప్పబహుమతి వస్తుందని ఆశపడి లాటరీ టిక్కెట్టు కొనగనే, సంతోషం పట్టలేక ప్రాణం విడిచాడు. ఒక జ్యోతిష్కుడు నీవు లాటరీలో గెలుస్తావు అని చెప్పాడట. ఈపిచ్చి నమ్మకమే అతనిప్రాణం తీసింది.

★

బొంబాయిరాష్ట్రంలోని సతారాలో జరుగనున్న వివాహోత్సవమునకు కలూ, మంజూర్, మహమ్మద్ అను 30 సం॥ గల ముగ్గురు అన్నదమ్ములు (కవలలు) బస్సులో బయలుదేరారు. బస్సు దారిలో ఒక టీ దుకాణంవద్ద ఆగింది. ప్రయాణీకులందరూ దిగారు. కాని యీ కవలలు ముగ్గురు దిగలేదు. కండక్టరు వారిదగ్గరకువెళ్లి చూచేటప్పటికి ముగ్గురు చనిపోయి వున్నారు. కండక్టరు నిశ్చేష్టుడైనాడు. ఈ ఉదంతం హృదయస్తంభనవల్ల జరిగిందంటున్నారు.

పైముగ్గురి కవలలలో ఎవరికి తలనొప్పివచ్చినా ముగ్గురికి తలనొప్పి రావడం, ఎవరికి జ్వరము తగిలినా, ముగ్గురికి తగలడం వుండేదట. బహుశా ఏవకరికో హృదయం స్తంభించిపోతే ముగ్గురికి జే సంభవించి చనిపోయివుంటారు.

## ఇండియాలో యుద్ధ సామగ్రి

ఇండియాకు కావలసిన యుద్ధసామగ్రిని యిండియాయే 90 వంతులు తయారుచేస్తుంది. మోటారుకారు విమానాలు తప్ప యితర తుపాకులు బాంబులు ఫిరంగులు మొదలైనవన్నీ యిండియాలో తయారవుతున్నాయి. తన సైన్యాలకు సిద్ధయి చేసుకోవడమే కాకుండా యిండియా యుద్ధసామగ్రిని కొంత బ్రిటన్‌కుకూడా పంపగల స్థితిలోవుంది.

---

## రాజప్రతినిధి యుద్ధఫండు

మన సంస్థానాధీశ్వరులైతేనేమి, తదితరులైతేనేమి ఈనెల 11 వ తేదీవరకు సమర్పించిన యుద్ధఫండు మొత్తంరు 71,10,653-3-4.

★

## సింగపూరు సేనలు

మలయాలోని సింగపూరులోనున్న రెండవ పంజాబు పటాలమునకు ఆటలాడుకునే వసతులు ప్రభుత్వంవారు కల్పించారు. వీరు 'ఫుట్‌బాల్' అనే ఆటఆడుతున్నారు. ఈ ఆటలో 45-50 మంది పాల్గొనవచ్చు.

ఇష్టమున్నవారు ఈతగొట్టుటకుకూడా వసతులు కలుగజేయనున్నారు.

★

## పంతుల్లపంట

ఇంతవరకు గవర్నమెంటువారు ఎయిడెడ్‌స్కూళ్లలో పనిచేసే హైయ్యర్‌గ్రేడ్ ట్రెయిండ్ టీచర్లకు రు 156/- సెకండరీగ్రేడు టీచర్లకు రు 168 ల గ్రాంటు సంవత్సరానికి యిస్తున్నారు. ఈ సంవత్సరం మార్చినెలలో హయ్యరువాళ్లకు రు 212/- సెకండరీవాళ్లకు రు 216/- యిచ్చుటకు ప్రభుత్వం శాంక్షన్ చేసింది.

★

## క్షామ నివారణ

రామనాడుజిల్లాలో వ్యవసాయకూలీలు పనులేక అవస్థపడుతుంటే పశువులు నీరు త్రాగు కుంటలను లోతుగా విశాలంగా త్రవ్వించి ఆ కూలీలకు పని కల్పించమని, గవర్నమెంటువారు 2 వేల రూపాయలను రామనాడు జిల్లాకలెక్టరుకు శాంక్షన్ చేశారు.

★

## అమెరికా అక్కర

అమెరికాకు యీ యుద్ధసమయంలో భారతదేశ సరుకులతో అక్కరగలిగింది. ఇవి ముడిసరకులుగాదు, తయారయినవే. కంబళ్లు, లేసు, యిత్తడి సామానులు, మొసలి చర్మం, గంధపుచెక్క, నార, పరిమళముగల నూనెలు, నక్కపుకీనులు వగైరాల దిగుమతి గావించుకుంటున్నారు.

★

## చీరాల బీదల దీనావస్థ

ఈవూరి ఫాక్టరీలలోను, దుకాణములలోను బియ్యపుధర అపరిమితముగా పెరుగుటవలన బీదవారు ఆహారపదార్థములను కొనుట నానాఅగచాట్లు పడుచున్నారు. ఇది చూచి గ్రామస్థులు కొందరు యీవూరి సబ్‌మేజస్ట్రేటుగారికి విషయమై తెలియబర్చారు. ఈ సందర్భంలో యీవూరి సంటూరి శేషయ్యగారు, బీదల సహాయార్థమై బియ్యపుడిపో పెట్టుటకు, వడ్డీలేకయే తాను రు 1000 లు పెట్టుబడి పెట్టెదనని మేజస్ట్రేటుతో చెప్పారు.

---



## మంచి మోటారుకారు.

"హిల్మెన్ మింక్సు" మంచి (సెలూన్సు స్లయిడింగ్ టాప్) కారు. అమ్మకానికి సిద్ధంగా ఉంది. పెట్రోలు గాలన్ 1-కి 32 మైళ్లు నిస్సందేహంగా నస్తుంది. కొత్త టయిర్లు స్పేర్లతోసహా. 1937 మోడల్.

ధర షుమారు రు 1350/- లు.

వలసినవారు యీక్రింది చిరునామాకు వ్రాసేది.

మేనేజరు,
జమీన్‌రైతు,
నెల్లూరు.




ట్రేడ్‌మార్కు



రిజిష్టరు 2480

కాకర్ల కామాక్షయ్యగారి

### పక్షవాత నివారణీ డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, గ్రద్రవాతం, చప్పి, తిమ్మెర్లు వగైరా కోట్లకొలది జనులకు ఆపత్కాలంములో ప్రాణదానమొసగి ప్రపంచమంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
కాకర్లవారివీధి, కాళమ్మగుడి ప్రక్కన నెల్లూరు.

రసాయనిక గుణముగల శాస్త్రీయమైన ఈ ఇంగువనే కొనుడు.

సైన్సుపికె

### టి. టి.

మిన్సికి యింగువ

మీ ఆహారమును సులభముగా జీర్ణముచేయును.
బహుమానపు చీటీలతో అమ్మబడును.
మంచి బహుమానముల కొరకు కూపనులను భద్రపరచుడు.

# జై!- త్రిలింగజననీ దివ్యపతాకానికీ- జై!

"జననీదాస్యపు శృంఖల యుగళము ఛేదింపని మన బ్రతుకేలా!
కాకతివీరుల కత్తుల తళతళ తెలుగు గుండెలే మరచినవా! రండీ ఆంధ్రులు - లెండీ వీరులు - లెండీ - లెండీ - ఈనాడే!"

## ఈనెల 31-న ప్రధాన ఆంధ్ర నగరాలలో విడుదల

నవీన భారత్‌వారి: **కాలచక్రం**

మూర్తీభవించిన ఆంధ్రతేజము:
అస్వతంత్రమైన ఆంధ్రజాతిలో
స్వాతంత్ర్యజ్వాలలను ప్రజ్వలింపజేసేచిత్రం
★

తారాగణం:
లక్ష్మీరాజ్యం, ఉమాదేవి, ముంజలూరి కృష్ణరావు, బందా కనకలింగేశ్వరరావు, నెల్లూరు నగరాజరావు, కాశీ చందు, విద్వాన్ నటేశం—
★

డైరెక్షన్:
ఆమంచర్ల గోపాలరావు,
కలపటపు రామగోపాల్
★

సంగీతం:
ప్రభల సత్యనారాయణ,
హరనాథ్
★




**31-5-40** తేదీన
ఈ నగరాలలో విడుదల

క్రౌన్ టాకీసు
కాకినాడ.
★
శ్రీ హనుమాన్ పిక్చర్ పాలెస్
రాజమండ్రి.
★
వెంకటేశ్వరా టాకీసు
తెనాలి.
★
సరస్వతీ టాకీసు
గుంటూరు.

విశాఖపట్నం (పూర్ణాథియేటర్); సికింద్రాబాదు (ఇందర్‌టాకీస్); బెజవాడ; బందరు; ఏలూరు నగరాలలో త్వరలోనే విడుదల

*Producers:*
The Naveena Bharath Pictures Ltd.

STUDIO
**Prakjyoti**

*For Bookings:*
**K. RAJAGOPALA REDDY Esq.**
*St' Thome High Road, Mylapore, Madras.*

# మే 31 న

ఆంధ్రదేశంలో
ముఖ్య కేంద్రాలలో

## విడుదల

నెల్లూరు:
న్యూ టాకీ పిక్చర్ పాలెస్

బెజవాడ:
శ్రీ దుర్గాకళా మందిరం

తెనాలి:
శ్రీ సత్యనారాయణ టాకీస్

బందరు:
బృందావన టాకీస్

కాకినాడ:
మెజెస్టిక్ సినిమా

ఏలూరు:
శ్రీరామకృష్ణ టాకీస్

రాజమండ్రి:
జయ టాకీస్

విజయనగరం:
శ్రీ కృష్ణ సినిమా

బెంగుళూరు:
సాగర్ టాకీస్

సికింద్రాబాద్:
రాజేశ్వర టాకీస్

గుంటూరు:
బాంబే టాకీస్

**7-6-40**
పారగాన్ టాకీస్
మద్రాస్

★

**15-6-40**
పూర్ణా థియేటర్
విశాఖపట్నం



సుమంగళీ
దర్శనము

శుభప్రదము
ఆనంద ప్రదము

# సుమంగళి

A B. N. REDDI- RAMNOTH- SEKAR PRODUCTION

*DIRECTED by B. N- REDDI*

**A VAUHINI PICTURE**

DIRTRIBUTED by VAUHINI

MADE AT NEWTONE STUDIO

... Editor N. V. Ramanaidu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore